# ప్రజాశక్తి

ఆదివారం 14 మే 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా


కర్నాటకలో భారీ విజయం...

## మిన్నంటిన కాంగ్రెస్ సంబరాలు

**ప్రజాశక్తి - విజయవాడ, ఇబ్రహీంపట్నం, నందిగామ, కంచికచర్ల, మైలవరం, తిరువూరు :** కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో దేశవ్యాప్తంగా ఆపార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నాయి. పలు సంస్థల సర్వేలు, విశ్లేషకుల విశ్లేషణలను నిజం చేస్తూ కర్నాటకలో కాంగ్రెస్ విజయ దుందుభిమోగించింది. దీంతో శనివారం విజయవాడ, కొండపల్లి, నందిగామ, తిరువూరు, మైలవరం, కంచికచర్ల తదితర ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. విజయవాడ ఆంధ్రరత్న భవన్ వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చాయి. హోరెత్తిన నినాదాల మధ్య మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహ రావు, నాయకులు లామ్ తాంతియా కుమారి, కొలనుకొండ శివాజీ, వి.గురునాథం, బొర్రా కిరణ్, ఖాజా మొహిద్దీన్, మీసాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కొండపల్లిలోని నాలుగు వంతెనల కూడలిలో పెద్దఎత్తున విజయోత్సవాలు నిర్వహించారు. పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, పిసిసి కార్యదర్శి పోతురాజు ఏసుదాస్, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, పార్టీ మండలఅధ్యక్షులు దొప్పలపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. నందిగామ

(మిగతా 6లో)

# ఉగ్ర భానుడు

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- సూర్యోదయం నుంచే మొదలు
- అర్ధరాత్రి వరకు కొనసాగుతున్న సెగ

**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

ఏప్రిల్ మాసం ఆఖరు నుంచి మే మొదటి వారం వరకు వర్షం కురవడంతో వాతావరణం కాస్త చల్లబడిందనుకున్న లోపే ఎండలు ముదురి పోయాయి. మే రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు పెరిగి పోయాయి. దీంతో రోజురోజుకూ ఎండలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. విజయవాడ నగరంలోనే కాదు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. పగటి పూట వాతావరణం అగ్నిగుండాన్ని తలపిస్తోంది. సగటున 41డిగ్రీల నుంచి 42డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం ఆరు గంటల నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఉదయం సమయంలో ఉష్ణోగ్రతలు సగటున 27 నుంచి 29 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. ఇక మధ్యాహ్నం సమయంలో భానుడు ఉగ్ర రూపం దాలుస్తున్నాడు. గరిష్టంగా 41డిగ్రీల వరకు ఉష్ణోగ్రత ఉంటోంది. సాయంత్రం ఏడు గంటల వరకు కూడా ఉష్ణోగ్రతల్లో మార్పు ఉండటం లేదు. సహజంగా ఉదయం తక్కువగాను, మధ్యాహ్నం ఎక్కువగాను ఎండలు ఉంటాయి. సాయంత్రం అయ్యే కొద్దీ తగ్గుముఖం పడుతాయి. కానీ ప్రస్తుతం సాయంత్రం ఏడు గంటల వరకు అదే వేడి సెగ కొనసాగుతోంది. దాదాపు 37డిగ్రీల వరకు ఉంటోంది. అర్ధరాత్రి 11 గంటల సమయానికి కొంత మేరకు తగ్గుదల కనిపిస్తోంది. అప్పటికీ 32డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటోంది. ఇది సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఇవి చాలా అధికం. ఇదిలా ఉంటే సూర్యోదయం నుంచే ఉక్కపోత ప్రారంభమవుతోంది. వేడి గాలులు మొదలై పోతు న్నాయి. సాయంత్రం వరకు ఇలాంటి పరిస్థితులే ఉంటు న్నాయి. పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రతతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. వేడి తాపం నుంచి ఉపశ మనం పొందేందుకు ఎసిలు, ఎయిర్ కూలర్లు, ఫ్యాన్‌లను ఆశ్రయి స్తున్నారు. మరోవైపు అధకంగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. సాధారణ స్థాయి కంటే కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. సగటున 29 నుంచి 30 డిగ్రీల వరకు కనిష్ట, 44 నుంచి 47 డిగ్రీల సెల్సియస్ వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగే అకాశం ఉంది. శనివారం 24 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత, 47 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు నమోదయ్యాయి. గత గురువారం 41డిగ్రీల సెల్సియస్ రికార్డ్ అయింది. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. శుక్రవారం కనిష్ట ఉష్ణోగ్రత 28, గరిష్ట ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదైంది. ఇక ఆదివారం 29-45, సోమవారం 30-46, మంగళవారం 30-45, బుధవారం 29-43, గురువారం 29-41 డిగ్రీల సెల్సియస్‌ల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

## 'ఫిట్జీ' గుర్తింపు రద్దుకు ఎస్‌ఎఫ్‌ఐ నిరసన

- పలువురు నేతల అరెస్టు, స్టేషన్‌కు తరలింపు
- ప్రజా సంఘాల నేతల పరామర్శ

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** వేసవిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న ఫిట్జీ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. విజయవాడ ఎంజి రోడ్డులోని కళాశాల వద్ద ఈ ఆందోళన నిర్వహించారు. దీంతో పోలీసులు పెద్ద సంఖ్యలో రంగ ప్రవేశం చేసిన ఎస్‌ఎఫ్‌ఐ నేతలను అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం మాచవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు సమయంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు చేతికి తీవ్ర గాయమైంది. అలాగే మరికొంత మంది నేతలకు కూడా గాయాలయ్యాయి. గాయాలైన నాయకులకు పోలీసులు కనీసం ప్రాథమిక చికిత్స కూడా చేయించకుండా నిరంకుశంగా వ్యవహించారు. అరెస్టయిన విద్యార్థి నాయకులను పోలీస్ స్టేషన్ వద్ద సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి. ఆంజనేయులు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు ఎం.క్రాంతి కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు. ఈసందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నేత సోమేశ్వరరావు మాట్లాడుతూ తమపై దౌర్జన్యం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యంపై, సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా తరగతులు నిర్వహిస్తున్న విషయమై ఇంటర్ బోర్డు కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఫిట్జి కళాశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. అలాగే జిల్లాలో అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలు, కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, ఇంటర్ బోర్డు అధికారి రవికుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావును బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

ఎస్‌ఎఫ్‌ఐ నేతలను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరంలో బిపి పరీక్ష చేయించుకుంటున్న మంత్రి విడుదల రజని, చిత్రంలో మంత్రి చెల్లుబోయిన, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి తదితరులు

## జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- తొలిరోజు 1,120 మందికి పరీక్షలు
- నేడు కన్సల్టేషన్ ప్రక్రియ

**ప్రజాశక్తి - హెల్త్ యూనవర్సిటీ :** జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంక్షేమానికి శనివారం నగరంలోని లయోలా కళాశాలలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆ శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. శనివారం విజయవాడలోని ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కాలేజీలో రెండురోజులపాటు జరిగే ఉచిత వైద్య శిబిరంలో తొలిరోజు 1,120 మంది జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, విడదల రజిని,

(మిగతా 6లో)

# ఆయుష్ హాస్పిటల్‌లో అత్యుత్తమ వైద్య సేవలు

● ఘనంగా ఆయుష్ 11వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రోగులకు అత్యున్నతమైన వైద్య సేవలతోపాటు,అధునాతన వైద్య పరికరాలతో చికిత్స అందించడంలో ఆయుష్ హాస్పటల్స్ విశేష కృషి చేస్తుందని హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్‌డాక్టర్ కోడూరు గోపాలకృష్ణ తెలిపారు. రామచంద్రానగర్‌లోని ఆయుష్ హాస్పటల్స్ కాన్ఫరెన్స్‌హాల్‌నందు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీ నాటికి ఆయుష్ హాస్పటల్ 11 వసంతాలు పూర్తిచేసుకుని 12వ వార్షికోత్సవంలోకి అడుగుపెడుతుందని తెలిపారు. ఎన్నో క్రిటికల్, ఎమర్జెన్సీ కేసులకు చికిత్స అందించి రోగుల ప్రాణాలను కాపాడంలో విశేషకృషి చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. హాస్పటల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ డాక్టర్ యర్లగడ్డ రమేష్ బాబు మాట్లాడుతూ స్థాపించిన ఆనతికాలంలోనే రాజీ లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్‌ఎబిహెచ్, ఎన్‌ఎబిఎల్‌వంటి ప్రతిష్టాత్మక సంస్థలచే గుర్తింపు పొందిందని అన్నారు. ప్రజల అభిమానాన్ని చూరగొన్న తమ హాస్పటల్ అనుభవజ్ఞులైన డాక్టర్లచే మరొక హాస్పటల్ విజయవాడలో నిర్మించడానికి ప్రణాళిక సిద్ధంచేసినట్లు తెలిపారు. హాస్పటల్ మేనేజ్‌మెంట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ పి.ఎస్.ఎస్. చౌదరి మాట్లాడుతూ ఇవే అత్యున్నత ప్రమాణాలతో అధునిక పరికరాలతో నాణ్యమైన వైద్యం అందించే లక్ష్యంతో ఏలూరులోని అశోక్‌నగర్‌లో 2022లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను స్థాపింపచినట్లు తెలిపారు. ఈసందర్భంగా సాయంత్రం జరిగిన వేడుకలకు హాజరైన డాక్టర్ బాగ్చి మాట్లాడుతూ అన్ని రకాల వైద్య సేవలు, వైద్య పరికరాలు ఒకేచోట ఉండటం వల్ల పేషెంట్ ఇబ్బంది పడకుండా అవసరమైన ట్రీట్‌మెంట్ జరగడానికి ఆయుష్ హాస్పటల్స్ అనువుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో హాస్పటల్ మెడికల్ డైరెక్టర్‌డాక్టర్ కె.ఎల్.వి. ప్రసాద్, హాస్పటల్‌పాలనాధికారి మేడ జయలక్ష్మి, పలువురు వైద్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలో చింతల్ నర్వ గ్రామ శివారైన చెన్నవరంలో శనివారం గడపగడపకుమన ప్రభుత్వం కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తమ పాలన ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎంపిపి జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కే శామ్యూల్ , సర్పంచ్ జి జాను కోటయ్య, ఎంపిటిసి మేరీ శాంతి నాయకులు పాల్గొన్నారు.

## బాడీబిల్డర్‌కు సాయం అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్ ప్రాంతంలో నివసిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త లక్కు మోహన్‌రావు కుమారుడు, రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన లక్కు నాగ దుర్గారావు బాడీ బిల్డింగ్ పోటీలలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని, జాతీయ స్థాయిలో తన ప్రతిభ చూపాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో రూ. 50 వేల నగదు బహుమతిగా ఇచ్చి అభినందించడం జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాలు ఇన్చార్జి బుద్దా వెంకన్న , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, 46వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుర్రం కొండ తదితరులు పాల్గొన్నారు.

## అదాం కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - గంపలగూడెం : తిరువూరు నియోజకవర్గ ప్రజా సంఘాల నాయకులు గద్దల ఆదాం తండ్రి వెంకటరత్నం ఇటీవల మతి చెందిన విషయం తెలిసిందే. శనివారం తన స్వగ్రామమైన గోసవీడులో ఆదాం కుటుంబాన్ని తిరువూరు మాజీ ఎమ్మెల్యే గిరిజన పద్మజ్యోతి పరామర్శించారు. మతి పై జరిగిన విషయాలను ఆదామును అడిగి తెలుసుకున్నారు. నాయకులు అనుమోలు కష్టారావు తదితరులు ఉన్నారు

## సీనియర్ జర్నలిస్టు మృతి

ప్రజాశక్తి - తిరువూరు : సీనియర్ జర్నలిస్టు కిలారు ముద్దు కష్ణ (66) గుండె పోటుతో శనివారం తిరువూరులోని తన నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య, కొడు కు, కుమార్తె ఉన్నారు. ముద్దుకష్ణ ఈనాడు విలేకరిగా సుదీర్ఘ కాలంగా పనిచేశారు. ఆయన మతికి పలువు రు సంతాపం వ్యక్తం చేశారు.

## జరిమానా విధింపు

ప్రజాశక్తి-విజయవాడ : వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై శనివారం పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని 4వ , 5వ ట్రాఫిక్ పోలీసు వారు రెండు కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా, మెజిస్ట్రేట్ ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఇటువంటి పరిస్థితుల్లో వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర సి.పి కాంతిరాణా టాటా కోరారు.

## నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎకెఎల్ ప్లాంట్ ఏరియా , పాత రాజేశ్వరి పేట ఏరియాలలో పోలీస్ అధికారులు చేరువ వాహనం ద్వారా దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలపై శనివారం అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, వాటి నివారణకు తీసుకునే జాగ్రత్తలపై ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వంటి అంశాలపై వివరించారు. మహిళా సంబంధిత నేరాలు, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల పై, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్‌పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.

జగ్గయ్యపేటలో...

## గ్రంథాలయాల్లో కొనసాగుతున్న శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయంనందు 6 వ రోజు శనివారం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నందు కథల పుస్తకాలను చదివించి తదుపరి సుమతి వేమన శతక పద్యాలను విద్యార్థులచే చెప్పించారు. అనంతరం శ్రీమతి భారతి కూచిపూడి నత్యము నేర్పించారు. ఈ కార్యక్రమంలో కవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, గ్రంథ పాలకురాలు శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది శ్రీమతి శ్యామల, బి డి సి మల్లిక సత్యవతి పాల్గొన్నారు. ప్రజాశక్తి - గంపలగూడెం : పెనుగొలను, గంపలగూడెం శాఖ గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు శనివారానికి నాలుగవ రోజుకు చేరాయి. కార్యక్రమంలో విద్యార్థులకు కంప్యూటర్‌పై ప్రాథమిక పరిజ్ఞానం, (బేసిక్స్) మరియు లెక్కల్లో మెలుకువలు స్క్రాబ్స్ ఇతర నేర్పించినట్లు ఆయా ఇన్చార్జిలు జ్యోతిర్మయి, సుంకర నాగేశ్వరరావు తెలిపారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి - తిరువూరు : గత పది రోజులుగా స్థానిక ఐడియాస్ సేవా సంస్థలో జరుగుతున్న వేసవి శిక్ష ణా సమ్మర్ క్యాంప్ లు ముగింపు సభ శనివారం ముగిసింది. ఈసందర్భంగా జరిగిన సభలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు మాట్లాడుతూ అనాథ బాల బాలికలకు సేవ చేయటం అభినందనీయమన్నా రు. ఈవేసవిలో పిల్లలకి చక్కని ఆప్త దాన్ని పంచినందుకు ఐడియాస్ డైరె క్టర్ శౌరీ ని అభినందించారు. ఈకార్య క్రమంలో ఐడియాస్ కార్యదర్శి అవ్వా రి మేరీరాణి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామసీత, న్యాయవాదులు మర్సకట్ల కుమార్, ఎం.సత్యం, చింతల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీ సంఘం సేవలు అభినందనీయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని పాత మున్సిపల్ సెంటర్లో జగ్గయ్యపేట పద్మశాలి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన ఆయుర్వేద మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 21వ రోజు శనివారం సంగెపు రాజశేఖర్, యాపిల్ శ్రీను, కుక్కడపు సురేష్‌ల సహకారంతో దద్దోజనం, ఐస్ క్రీమ్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొని ఆయన చేతుల మీదుగా పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పద్మశాలి సంఘం వారు గత 20 రోజులుగా మండి పోతున్న ఎండలకు ఉపశమనంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. వారు ఆయుర్వేద మజ్జిగ వంపిణీ తో పాటు పలు రకాలైన శీతల పానీయాలను పంపిణీ చేయడం స్ఫూర్తిదా యకమని కొనియాడారు. ఇటీవల కాలంలో పద్మశాలి సంఘం వారి అభ్యర్థన మేరకు స్మశాన వాటికకు మౌలిక సదుపాయాలు మరియు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు స్థలం కోరగా తప్పకుండా వారికి నిధులు, స్థలాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,విజయవాడ దుర్గ గుడి చైర్మన్ సంబారి రవి, పద్మశాలి సంఘ అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి, సెక్రటరీ భారత జగన్ పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లతో డబ్బు, సమయం ఆదా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రాజీ మార్గంలో కేసుల పరిష్కారం చేసుకోవటం వలన సమయం, డబ్బు ఆదా అవుతుందని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం శోభారాణి అన్నారు. జగ్గయ్యపేట కోర్టు నందు మొత్తం 949 కేసులు పరిష్కారం అయ్యాయని వాటిలో పిడిఎం కోర్టులో 49 కేసులు, ఏడియం కోర్టులో 900 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నేపాక కాంతారావు, జనరల్ సెక్రెటరీ మెట్టల అంజనేయులు, ఏజిపి నరసింహారావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-మైలవరం : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ కు అనుబంధంగా మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగిన లోక్ అదాలత్ 296 కేసులు పరిష్కారమయ్యాయి. అముందుగా న్యాయ వాదులతో జాతీయ అదాలత్ జయప్రదం చేయటానికి చర్చించారు. ఈ సమావేశంలో మైలవరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్ధవరపు వెంకట్రావు, న్యాయవాదులు ఏడి ప్రసాద్,ఎం రవికుమార్, ఆర్ రమేష్ బాబు, ఎం.శరత్ బాబు,పి.రాము, ఏపీపీ హమీద్ తదితరులు పాల్గొన్నారు. క్రిమినల్ కేసుల్లో అడ్మిషన్ మనోవర్తి కేసులో 3 లక్షల రూపాయలు,చెక్కు బౌన్స్ కేసులో లక్ష రూపాయలు పరిష్కారమయ్యాయని జడ్జీ శైలజ తెలిపారు. ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో 734 కేసులలో కక్షిదారు లు రాజీపడినట్లు బార్ అసోసియే షన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్దన్ రావు తెలిపారు. సివిల్ 26, క్రిమినల్ 708 కేసులు పరి ష్కారం జరిగాయన్నా రు. ఇరువర్గాల వారు రాజీపడి పరిష్కారం చేసుకోవటం అభినందనీయమని జూనియర్ సివిల్ జడ్జి కె. మోతీలాల్ అన్నా రు. ఈకార్యక్రమంలో లోక్ అదా లత్ కార్య దర్శి ఎ.అంజన్ రెడ్డి, సభ్యు లు రేగళ్ల మోహన్ రెడ్డి, ఏజిపి కనక పూడి అబ్రహం, ఎస్ఐ సతీష్, న్యాయ వాదులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఉపాధి హామీ కూలీలకు పలువుపారా ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోట కష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని పేట గ్రామ సమీపంలో శనివారం జరుగుతున్న ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ రక్షణ యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలను కూలి రేట్లు ఉపాధి హామీలు కల్పిస్తున్న సౌకర్యాలు గుర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోట కష్ణ మాట్లాడుతూ పని చేసే చోట కనీస అవసరాలు లేవని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని, రెండు వందల రోజులు పని జనాలు సల్పించాలని, మాస్టర్ విధానం పాత పద్ధతిని కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మాత్ర గాంధీ జాతి ఉపాధి పథకానికి తక్కువ నిధులు కేటాయించిందని తక్షణమే ఆ నిధులు పెంచి సమర ఆల్బమ్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్లు వలి, తుమ్మ వెంకటేశ్వర్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఎ.కొండూరు : మండలంలో కుమ్మరి కుంట గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీలసమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి పానెం ఆనందరావు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలు పడుతున్న ఇబ్బందులపై ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలని, పనిప్రదేశంలో కూలీలకు కనీసం మంచినీళ్లు, మజ్జిగ లాంటివి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ళ అమ్మిరెడ్డి, భూక్య బిచ్చ తదితరులు పాల్గొన్నారు

జగ్గయ్యపేటలో...

ఎ.కొండూరులో...

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

**పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పలువురు ఐడిసిఎస్ అధికారులు పిలుపునిచ్చారు. జిల్లాలోని పలు ఐసిడిఎస్ కేంద్రాల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు శనివారం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. చల్లపల్లి :** పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొవ్వ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చల్లపల్లి మండలంలోని చల్లపల్లి, రామానగరం, లక్ష్మీపురం, మంగళాపురం, మాజేరు, అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని కిషోర్ బాలికలను సమావేశపరిచి వారికి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఇళ్ల వద్ద పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమన్నారు. కిషోర్ బాలికలు మనోధైర్యంతో ఉండాలన్నారు. ఎక్కడైనా సమస్య ఎదురైనప్పుడు ఎదుర్కొనే విధంగా చైతన్యవంతమై ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కిషోర్ బాలికలు కుటుంబ సభ్యులకు వారి పరిసర ప్రాంత ప్రజలకు తెలిపి అందరూ పాటించే విధంగా చర్య తీసుకోవాలని కోరారు. మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఒ భానుమతి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ విశ్రాంతమ్మ పర్యవేక్షణలో నిర్వహించారు. **పెదపారుపూడి :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచి, పోషించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని అంగన్వాడీ సూపర్వైజర్లు ఎం.శివ నాగమణి,టి.అనిత కోరారు. మండలంలోని వానపాముల, పెదపారుపూడి గ్రామాల అంగనవాడీ కేంద్రాల్లో మిషన్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. అనంతరం కిషోర్ బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. **గుడ్లవల్లేరు :** మిషన్ లైఫ్ లో భాగంగా ఐసిడిఎస్ పామర్రు ప్రాజెక్ట్ పరిధిలోని కౌతరం సెక్టార్ ఆధ్వర్యంలో కాశీగూడెం అంగన్వాడి కేంద్రం వద్ద శనివారం అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, కాలుష్య నివారణకు మొక్కలు నాటడం, సహజ జీవనంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూపర్వైజర్ వాణి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు టీ నాగమణి, రజిని, కే నాగమణి, చాముండేశ్వరి, శశి, దేవి, కుమారి, చిల్డ్రన్స్ పాల్గొన్నారు.

చల్లపల్లిలో

పెదపారుపూడిలో

గుడ్లవల్లేరులో

## మార్కెట్ విలువనే రైతులకు చెల్లించాలి

### రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

బందరు పోర్టు నిర్మాణం పేరుతో నిర్మిస్తున్న కనెక్టివిటీ రోడ్లు సేకరిస్తున్న భూములకు ప్రస్తుతం మార్కెట్ వ్యాల్యూ ప్రకారం రైతులకు ధర చెల్లించి రైతులందరికీ న్యాయం చేయాలని ఎపి రైతు, కౌలు సంఘాల జిల్లా కార్యదర్శులు గౌరిశెట్టి నాగేశ్వరరావు,పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన బందరు పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభించడం శుభపరిణామమన్నారు. పోర్టు నిర్మాణం పేరుతో కనెక్టివిటీ రోడ్లకు కొన్ని గ్రామాల్లో సేకరిస్తున్న భూములకు సరాసరి ధరలు చెల్లించడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నరన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర బట్టి ఆయ ప్రాంతాల్లోని రైతులకు చెల్లిస్తే రైతులందరికీ న్యాయం జరుగుతుందని వారు డిమాండ్ చేశారు. ఒక్కో ప్రాంతంలో రూ.9 లక్షలు, మరో ప్రాంతంలో రూ.18 లక్షలు, ఇంకో ప్రాంతంలో రూ.45 లక్షలు మార్కెట్ ధరలు ఉన్నాయన్నారు. సరాసరి రూ.55 లక్షలు ఇవ్వడం కొంత మంది రైతులకు ఉపయోగకరమన్నారు. ఆ ప్రాంత మార్కెట్ వేల్యూబట్టి రైతులకు ధర చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

గౌరిశెట్టి నాగేశ్వరరావు, పంచకర్ల రంగారావు

## నన్నపనేని వీరేంద్ర పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మొవ్వ

మచిలీపట్నం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర పుట్టినరోజు వేడుకలు మొవ్వ మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరిగాయి. కార్యక్రమాలకు పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్‌రాజా ముఖ్యఅతిధిగా హాజరై కేకు కట్‌చేశారు. పలుగ్రామాల్లో పుట్టిన రోజు కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. కూచిపూడిలో జరిగిన కార్యక్రమంలో వీరేంద్రను ఘనంగా సత్కరించారు. పార్టీ మండల అధ్యక్షులు లింగమేని రామలింగేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షించగా జిల్లా తెలుగు యువత అధ్యక్షులు పెదపూడి ఆనంద్, సిహెచ్ శ్రీధర్, రాయపాటి అరుణ్‌కుమార్, తాతినేని చిన్నపూర్ణ, మండవ కోటేశ్వరరావు, ఈడే నాగేశ్వరరావు, వీరంకి తులసిదాస్, రంగారావు, కొమ్ము అర్జున్, రాజులపాటి మస్తాన్, వేమూరి రజనీకాంత్, మురారి శివయ్యా, అయ్యంకి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోతులవారి దేవర సంబరాలు ప్రారంభం

ప్రజాశక్తి - మొవ్వ

మండలంలోని చినముత్తేవి గ్రామంలోని పోతుల వంశీయుల దేవర సంబరాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కనక తప్పెట్లు , సన్నాయి మేళాలు, పంబల వాయిద్యాల నడుమ ఘనాసారుల వీర నాట్యాలతో అమ్మవారి ప్రతిరూపమైన ఘటం కుండను, కరవాలాలు తదితరాలను అమ్మవారి సోదరుని ప్రతిరూపమైన పోతురాజు గడతో ఆనందోత్సవాలతో అమ్మవారికి తొలిరోజు నదీ స్నానం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పోతుల వంశీయులు పాల్గొన్నారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు న్యాయవాది పోతుల వెంకటశివ శ్రీనివాస్ మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

## 15న యువగళం సంఘీభావ యాత్ర

**మొవ్వ :** తెలుగుదేశంపార్టీ జాతీయకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 15న సాయంత్రం మండల కేంద్రమైన మొవ్వ నుండి కోసూరు గ్రామం వరకు పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్‌రాజా ఆధ్వర్యంలో చేపట్టిన సంఘీభావ పాదయాత్ర విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు లింగంనేని రామలింగేశ్వరరావు కోరారు. పార్టీ నేతలు కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై సంఘీబావ పాదయాత్రను విజయవంతం చేయాలని రామలింగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## లోక్ అదాలత్‌లో 38,151 కేసుల పరిష్కారం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ అరుణసారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉమ్మడి కృష్ణాజిల్లాలో జాతీయలోక్ అదాలత్ ద్వారా 38,151 కేసులను పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ అరుణ సారిక తెలిపారు. కార్యనిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర జస్టిస్ ఎ వి శేషసాయి, న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఆదేశానుసారం కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల ప్రాంగణాలు కలిపి 38 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేసి 38,151 కేసులు రాజీ ద్వారా పరిష్కారం చేశామని అరుణసారిక తెలిపారు. వీటిలో 6 బెంచ్‌లను మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించినట్లు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో 37,431 క్రిమినల్ కేసులు, 181 సివిల్ కేసులను పరిష్కరించారన్నారు. 183 బౌన్స్, 88 మోటార్ వాహన ప్రమాదలకుగాను రూ.5,61,30,000 నష్టపరిహారంగా ఇవ్వడానికి ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయన్నారు. 268 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించి అవార్డులు జారీచేశారన్నారు. మచిలీపట్నం కోర్టులలో 1759, విజయవాడ కోర్టులలో 21,701, గుడివాడ కోర్టులలో 1207, నందిగామ కోర్టులలో 1508, నూజివీడు కోర్టులలో 1033, మైలవరం కోర్టులలో 278, జగ్గయ్యపేట కోర్టులలో 951, బంటుమిల్లి కోర్టులలో 585, కైకలూరు కోర్టులలో 526, తిరువూరు కోర్టులలో 724, గన్నవరం కోర్టులలో 421, అవనిగడ్డ కోర్టులలో 481, మొవ్వ కోర్టులలో 535, ఉయ్యూరు కోర్టులలో 316 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య ,ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు పాల్గొన్నారు.

కేసుల రాజీపత్రాలు అందజేస్తున్న అరుణసారిక

ఉయ్యూరులో

## జయప్రకాష్ మృతికి సంతాపం

**అవనిగడ్డ :** అవనిగడ్డ ఎనిమిదో వార్డుకు చెందిన వైసిపి లీడర్ ముక్కు జయప్రకాష్(35) మృతికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సంతాపం తెలిపారు.జయప్రకాష్ తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం విజయవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందగా శనివారం జయప్రకాష్ స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన జయప్రకాష్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ సందర్భంగా జయప్రకాష్ తల్లిదండ్రులు జార్జి విజయ్ కుమార్‌కు సానుభూతి తెలిపారు

## చీకటి జీవో రద్దుపై హర్షం

**గన్నవరం** : ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చీకటి జీవో నం.1ను హైకోర్ట్ కొట్టి వేయటం ప్రజాస్వామ్య విజయమని కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మండవ అన్వేష్ పేర్కొన్నారు. వైసిపి పరిపాలన అత్యంత అప్రజాస్వామికంగా ఉందని పేర్కొన్నారు.

## హడావుడి శంకుస్థాపనలు ఎందుకో? : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అవనిగడ్డ

జీవో నం.1 రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పు ముఖ్యమంత్రికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం అవనిగడ్డలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిగ్గు ఉన్న వ్యక్తి అయితే ఖచ్చితంగా రాజీనామా చేస్తారన్నారు. సిగ్గులేకుండా మంత్రులు సుప్రీంకోర్టుకు వెళ్తామంటున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో స్వేచ్ఛ ఇవ్వకపోతే జగన్ పాదయాత్ర చేసేవారా? అని ప్రశ్నించారు. జాతీయస్థాయిలో ఏపీ పరువు పోయిందనీ, నాలుగేళ్లు ఏమీ చేయకుండా ఇప్పుడు కొత్తగా చేసిన వాటికే మళ్లీ శంకుస్థాపన చేస్తున్నారన్నారు. జిఎంఆర్ పనికిరాదనీ చంద్రబాబు బినామీ అన్నారన్నారు. కానీ నేడు ఆయనకే పనులు అప్పగిస్తున్నారన్నారు. జి ప్లస్ గృహాలు ఇన్నాళ్లు గుర్తుకు రాలేదని ఎన్నికలు దగ్గర పడటంతో ఇప్పుడు ఇస్తామంటున్నారన్నారు. కమీషన్లకు కక్కుర్తితోనే బందరు పోర్టుకు మళ్లీ శంకుస్థాపన చేస్తున్నారన్నారు. బ్యాంకులో నుంచి రుణాలు తీసుకొని డబ్బులు దండుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడే బాధ్యత ప్రతిపక్షంగా తమపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలు గెలుచుకు తీరదామని రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర, పక్కనే మండలి బుద్ధప్రసాద్

# బాలత్రిపుర సుందరమ్మకు మంత్రుల ఘన నివాళి

నివాళులర్పిస్తున్న మంత్రులు అంబటి రాంబాబు, వేణుగోపాల్ కృష్ణ

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాతమూర్తి బాలత్రిపుర సుందరమ్మ సంస్మరణ కార్యక్రమం శనివారం గవర్నర్ పేటలోని ఐ.వి.ప్యాలస్‌లో జరిగింది. పార్టీ శ్రేణులు, పలువురు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని సుందరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి లర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సుందరమ్మ జీవిత పయనంపై వీడియోను ప్రదర్శించారు. మల్లాది వెంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలిగా సమాజానికి సుందరమ్మ పలు రూపాల్లో అందించిన సేవలు పలువురు వక్తలు గుర్తు చేశారు. క్రమశిక్షణకు మారుపేరైన సుందరమ్మ ఉపాధ్యాయురాలిగా ఎందరో భావిభారత పౌరులను తీర్చిదిద్దారని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో మంత్రులు అంబటి రాంబాబు, వేణుగోపాల్ కృష్ణ, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్ కుమార్, ఎండి రుహుల్లా, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, ఎపిఎస్ఎఫ్ఎల్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి, నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ నాగ నారాయణమూర్తి, ఏపీఐడీసీ ఛైర్‌పర్సన్ బండి నాగేంద్ర పుణ్యశీల, నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ , టీడీపీ నేత నాగుల్ మీరా, వైసీపీ నగర అధ్యక్షులు బొప్పన భవకుమార్, వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు పిల్లి కష్ణవేణి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, డాక్టర్ పి. వి. రమణమూర్తి, డాక్టర్ పి. వి. రామారావు, డాక్టర్ ఈశ్వర్, డాక్టర్ మెట్లపల్లి జగన్మోహన్, డాక్టర్ నోరి సూర్య నారాయణ, వైసీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, కోఆర్డినేటర్లు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## అమ్రితసాయిలో

## కెరీర్ డెవలప్‌మెంట్‌పై సదస్సు

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీ పంలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కెరీర్ డెవలప్మెంట్ పై సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం శశిధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ విప్రో లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ గ్లోబల్ హెడ్ ప్రవీణ్ కామత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యం గా ప్రోగ్రామింగ్ స్కిల్స్, కోడింగ్ స్కిల్స్ ఉండాలని, వీటిలో పట్టు సాధించటం తో పాటు లాజికల్ థింకింగ్ ఉంటే, సాఫ్ట్వేర్ ఇండస్ట్రీలో అత్యున్నత స్థానం చేరుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు నిరంతర అభ్యసనం చేస్తే లక్ష్యాలను సాధించవచ్చునని, టాలెంట్ తో పాటు మంచి వైఖరి అలవరచు కోవాలని చెప్పారు. ఈ సందర్భం గా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె. రామ్మోహన రావు మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న టెక్నాలజీ ని అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని, సెల్ ఫోన్ భ్రమలో పడి సమయం వధా చేసుకోకూడదని, దానిని చదువుకు మాత్రమే ఉపయోగించుకుని సత్ఫలితాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, బి.టెక్ విద్యార్థిని విద్యార్థులు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణం లోని వ్యవ సాయ మార్కెట్ యార్డులో ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు శనివారం ప్రారంభించారు . ముందుగా వ్యవసాయ అధికారులతో మాట్లాడి అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మొక్కజొన్నకు క్వింటాకు రూ.1962 మద్దతు ధరను ప్రభుత్వ కేటాయించిందని చెప్పారు. రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టం వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ఉదారంగా వ్యవహరించాలని అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఏపీ. ఆగ్రో. డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కోవెలమూడి వెంకటనారాయణ, డీసీఎంఎస్ డైరెక్టర్ గింజుపల్లి రవి, మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, గరికపాటి నానయ్య, పాములపాటి రమేష్, గుడివాడ సాంబశివరావు, కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కిరణ్, తానూరి రాము, యాకుబ్ అలీ, బాపట్ల సాంబయ్య, క్రీ రవీంద్ర, పట్టా శీను, కో ఆప్షన్ దాసు, పిల్లి జయరాజు, హనుమంతు శ్రీను, కరిముల్లా, వ్యవసాయ అధికారులు ఖాసీం, మస్తాన్ పాల్గొన్నారు .

## రాష్ట్రంలో రాక్షస పాలన : జనసేన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పొత్తులుంటే ఓటమి తప్పదని సీఎం జగన్, వైసీపీ నాయకులకి అర్థమైందని, పవన్ కళ్యాణ్ ఒక్క మాట మాట్లాడితే వైసీపీ మంత్రులు మొత్తం ఉలిక్కిపడి బయటికి వచ్చి ప్రెస్‌మీట్లు పెడుతున్నారని జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన వెంకట మహేష్ శనివారం విమర్శించారు.. అధర్మ అవినీతి అరాచక పాలనకు ప్రతిరూపం సీఎం జగన్ అంటూ విమర్శలు గుప్పించారు. రాష్ట్రాన్ని లూటీ చేసి రాజశ్యామల యాగం చేస్తారా?అంటూ ఆయన ప్రశ్నించారు. పెట్టుబడులను పరిశ్రమలను తెలంగాణకు తరిమేసి రాజధాని లేనిరాష్ట్రంగా రాష్ట్రాన్ని తయారుచేసి రాక్షస పాలనకు చిరునామాగా మారిన జగన్ ఎన్ని యాగాలు చేసినా పూజలు చేసిన ఫలించవని అన్నారు.

# తనిఖీల పేరుతో ప్రభుత్వం వేధింపులు

● ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ ఆవేదన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తనిఖీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఒకేషనల్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలను వేదిం పులకు గురిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి శాంతికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తనిఖీలు నిలుపుదల చేయడంతో పాటు సామరస్య వాతావరణాన్ని విద్యారంగంలో కల్పించాలని డిమాండ్ చేశారు. శనివారం పాతబస్టాండ్ సమీపంలోని హోటల్లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సం దర్భంగా మాట్లాడుతూ ఇంటర్ బోర్డు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2023-24 సంవత్సరానికి అఫిలియేషన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ఇన్స్పెక్షన్ ఫీజు కట్టాలని కొత్త నిబంధన తెచ్చారని, దాన్ని రద్దు చేయాలని కోరారు. నిబంధనలు పాటించకుండా, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ ఇంటర్ కాలేజీలకు బోర్డు కొమ్ము కాస్తోందని ఆరోపించారు. పేదరికంతో మగ్గుతున్న బడుగు, బలహీనవర్గాల పిల్లలకు గ్రామీణ ప్రాంతాల్లో ఒకేషనల్ కోర్సులు అందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఒకేషనల్ కళాశాలలపై తనిఖీల పేరుతో దాడులు చేయడం అన్యాయమన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిలుపుచేయాలని, కళాశాలల ఉనికిని కాపాడాలని కోరారు. కళాశాలలకు బోధనా రుసుమును పాత విధానంలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతు బాలరాజు, కార్యదర్శి అయితాబత్తుల బుజ్జిదొర, కోశాధికారి నక్కా నాగేంద్రప్రసాద్, నేతలు డాక్టర్ రామకృష్ణ, శ్రీనివాసరావు, లింకన్, దేవదానం, మోజెస్, జెవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి వివిధ జిల్లాలకు చెందిన ఒకేషనల్ కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

ఛారిటబుల్ ట్రస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ పులి శ్రీనివాస ప్రసాద్

## ఆపన్నులను ఆదుకోవడమే మానవత్వం

● స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శ్రీనివాస ప్రసాద్

ప్రజాశక్తి - భవానీపురం : ఆపన్నులను ఆదుకోవడమే మానవత్వమని, ప్రజాసేవే పరమావధిగా స్పందించే హృదయాలు ఛారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని ఆ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. శనివారం విజయవాడ పున్నమి హోటల్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో ట్రస్టు తరుపున పలు కార్యక్రమాలను నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారితో జరిగిన ఈ ఆత్మీయ కలయికలో ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ శ్రీనివాస ప్రసాద్ పలు సభ్యులతో కలిసి ట్రస్ట్ కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ ఫేస్‌బుక్ మిత్రుల సహకారంతో తాము దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో కేరళలో తుఫాన్ వచ్చినప్పుడు ఫేస్‌బుక్ మిత్రుల సహకారంతో ఒక లక్షా 11 వేల రూపాయల వరకు సేకరించి నాటి ఏపీ సీఎం చంద్రబాబు ద్వారా ఆనాటి కేరళ సీఎంకు ఆ డబ్బును పంపించామన్నారు. అలాగే తిత్లీ తుఫాను సమయంలో ఇదే తరహాలో రూ. 70 వేలు సేకరించి బాధితుల సహాయార్థం అందజేశామన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మించిన మానవత ఏమీలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందించే హృదయాలు ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దేవి సుకన్య ఆడిట్, చాంద్ బాషా, కొత్తపల్లి నాగజ్యోతి, రాహిత్య, చెన్నకేశవులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించారు.

## జూన్ 23న

## అన్ని జిల్లా కేంద్రాల్లో ఒలింపిక్ రన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అక్టోబరు 24 నుంచి నవంబరు 24 వరకు గోవాలో నిర్వహించే జాతీయ క్రీడలకు ఎంపికైన ఆటలు, క్రీడలకు కోచింగ్ క్యాంపులు నిర్వహించనున్నామని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం (ఏపీఓఏ) అధ్యక్షుడు ఆర్‌కె పురుషోత్తం తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్). ఇందుకోసం సంబంధిత గేమ్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలు, శాప్ అధికారులతో ఏపీఓఏ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్‌లో ఏపీఓఏ ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ ప్రత్యేక సమావేశంలో జాతీయ క్రీడలకు ఎంపికైన క్రీడలు, క్రీడలకు సంబంధించి కోచింగ్ క్యాంపులు నిర్వహించడం, జూన్ 23న అన్ని జిల్లా కేంద్రాల్లో ఒలింపిక్ రన్ నిర్వహించడంపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏపీఓఏ అధ్యక్షుడు ఆర్కే పురుషోత్తం ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో తీర్మానాలను మీడియాకు వెల్లడించారు. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐ. ఓ. ఏ) వెబ్‌సైట్ ప్రకారం, శాప్ తన అసోసియేషన్‌కు గుర్తింపు ఇవ్వడానికి సమ్మతించిందన్నారు. ఏపిఒఎ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నాదెళ్ల బ్రహ్మాజీరావు, కోశాధికారి రామం శ్రీనివాస్, కబడ్డీ జాతీయ కోచ్ పద్మజా బాల పాల్గొన్నారు.

# గడువులోగా అంబేద్కర్ విగ్రహ పనులు పూర్తి చేయాలి

ఫుట్ పాత్, ల్యాండ్ స్కేప్, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పరిశీలించిన కమిషనర్,అంబేద్కర్ స్మృతివనం పనులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ న్యూ ఢిల్లీకి చెందిన నరేష్ మధురిమ , క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఏపీ.ఐ.ఐ.సీ అధికారులు , కే.పి.సి. ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ : నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా నిర్దేశించిన గడువులోగా అంబేద్కర్ విగ్రహం నిర్మాణ పనులతో పాటు స్మృతివనం నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల అంశంపై ఢిల్లీ నుంచి విచ్చేసిన అధికారులతో కూడి బృందంతో కమిషనర్ తన చాంబర్‌లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వరాజ్యమైదానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్ని అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం నిర్మాణం చేపట్టిందని, ఇది ఎంతో అద్భుతమైన ప్రాజెక్టు అని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లు లేకుండా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పనులు జరగాలని ఆదేశించారు. ప్రధాన విగ్రహంతో పాటు మిగిలిన పనులు సైతం నిర్దేశించిన గడువులోగా పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం స్వరాజ్య మైదానంలో జరుగుతున్న అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించి, విగ్రహానికి సంబంధించిన డిజైన్లను ఢిల్లీ నుంచి వచ్చిన స్మృతివనం నిర్మాణ డిజైనర్లతో పాటు పరిశీలించిన కమిషనర్.. ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్మాణ పనులు జరగాలని డిజైనర్లను కమిషనర్ ఆదేశించారు. కారిడార్ మొత్తంలో గ్రానైట్

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొల్లు రవీంద్ర

## కొల్లు రవీంద్ర ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-కోడూరు**

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రబాబు ఉల్లిపాలెం గ్రామంలోని శ్రీ గోదా రాజ్యలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ స్వామి వారి ఆలయాన్ని శనివారం దర్శించారు. ముందుగా ఆలయ ద్వారం వద్ద ఉల్లిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు బొలిశెట్టి విఠల్‌రావు దుశ్శాలువాతో సత్కరించి రవీంద్ర కు స్వాగతం పలికారు. శ్రీమన్నారాయణ స్వామి వారికి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ త్రిదండి అష్టక్షరీ సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి వారి ఆశీర్వాదాన్ని రవీంద్ర తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మాజీ జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసరావు, మద్దూరి కాంతారావు, బొలిశెట్టి విఠల్ రావు, అపికట్ల రవీంద్ర, సుంకర లక్ష్మీ ,బొడ్డు వెంకన్న, మేడా శివాజీ స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

## 'మేమున్నాం' సేవా సంస్థ ఆర్థిక సహాయం

**ప్రజాశక్తి-పెడన**

పెడన పట్టణంలోని బ్రహ్మపురానికి చెందిన నున్న సాయి పావని నూజివీడులోని పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం ఫీజు నిమిత్తం రూ.30 వేలు అవసరం కాగా పెడన పట్నానికి చెందిన మేమున్నాం సేవా సంస్థ తక్షణ సాయం కింద రూ.10 వేలు ఆమె తల్లి శ్యామల గౌరీ కి అందజేశారు. చేనేత కుటుంబానికి చెందిన ఈ మధ్యనే కుటుంబ సభ్యుల్లో కొందరు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తల్లి ఒక్కటే విద్యార్థిని చదివించడం కష్టతరంగా మారడంతో ముందుకు రావాలని ఆ సంస్థ అధ్యక్షులు వీణం శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో యక్కల శ్యామలయ్య, యర్ర రాజా, బసవ, మేడక కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పైపులకు మరమ్మతులు

**ప్రజాశక్తి-పెడన**

పెడన పట్టణంలోని ఏడోవార్డు గణేష్ థియేటర్ సమీపంలో మంచినీటి సరఫరా పైప్ లీకేజీ అయిన సందర్భంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకు వెను వెంటనే అందలి పైప్ సర్దుబాటు పనులను 8వ వార్డ్ కౌన్సిలర్, పట్టణ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్ దగ్గరుండి పని పనులు పర్యవేక్షించారు.

## ప్రేమాంజలి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

**ప్రజాశక్తి-పెడన**

పెడన పట్టణ పరిధిలో ప్రేమాంజలి సోషల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో 15 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిస్టర్ హెలెన్ మాట్లాడుతూ తమ సంస్థ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేస్తున్నామని ఆమె తెలిపారు. మహిళలు ఒకరి మీద ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడి జీవనోపాధి పెంపొందించుకోవడానికి కుట్టు మిషన్లు వీలు పడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సిస్టర్స్, సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మిషన్లు పంపిణీచేస్తున్న ప్రేమాంజలి ప్రతినిధులు

# పోర్టుతో దశాబ్దాల కల నిజమవుతోంది

## బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి

**ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి**

బందరుపోర్టుతో కృష్ణాజిల్లా వాసుల దశ, దిశ మారనుందని, దశాబ్దాల కల నెరవేరబోతోందని

మాట్లాడుతున్న ఎంపి వల్లభనేని బాలశౌరి

బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి తెలిపారు. మచిలీపట్నంలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 22న ఎలాంటి విమర్శలకు తావు లేకుండా, విలువలతో కూడిన బందరు పోర్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. మహానగరాలైన చెన్నై, ముంబై, విశాఖపట్నం అభివృద్ధి కారణం అక్కడ నెలకొల్పిన పోర్టుల ద్వారానే జరిగిందన్నారు. గతంలో నెల్లూరు కూడా మచిలీపట్నంలా ఉండేదన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిర్ణయంతో కృష్ణపట్నం పోర్ట్ నిర్మాణం జరిగాక నెల్లూరు చరిత్ర మారిందన్నారు. రెండేళ్ళలో మచిలీపట్నం చరిత్ర మారబోతోందన్నారు. పోర్టు నిర్మాణానికి అవసరమైన నిధులు, పర్యావరణ అనుమతుల విషయంలో తన వంతు బాధ్యతలను నిర్వర్తించానని తెలిపారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.4000 కోట్ల నిధులు మంజూరు చేయించటంతో పాటు కేంద్రంతో మాట్లాడి పర్యావరణ అనుమతులు తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే పోర్టు పనుల నిమిత్తం రూ.500 కోట్లు రిలీజ్ అయినట్టు వెల్లడించారు. రైల్వే కనెక్టివిటీ కోసం మచిలీపట్నం, రేపల్లె కొత్త రైల్వే లైను ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు రూ.700 కోట్లతో అమలు చేస్తే దివిసీమ ప్రజల కోరిక నెరవేరుతుందని, ప్రయత్నం చేద్దామని ముఖ్యమంత్రి చెప్పారని ఎంపీ తెలిపారు. దీంతో పోర్టు, రైల్వేలైన్, 6 లైన్ల రోడ్లు, దివిసీమతో అనుసంధానం, యువత, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలిగి జిల్లా దశ, దిశ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'పది' విద్యార్థులకు అభినందనలు

**ప్రజాశక్తి-చల్లపల్లి**

చిన్నతనం నుండే సమాజంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,మేధావుల పర్యవేక్షణలో వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ ఉన్నత లక్ష్యాలు సాధించడానికి విద్యార్థులు కృషి చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు కోరారు. చల్లపల్లి, మోపిదేవి మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో

విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

విద్యను అభ్యసించి 10వ తరగతిలో ప్రతిభ చూపిన 21 మంది విద్యార్థులకు చల్లపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో అభినందన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లను దరిచేరనీయకుండా అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను ఎదుర్కొనే విషయంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అధిక ఆత్మస్థైర్యం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, సంస్కరణ సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రాష్ట్రస్థాయిలో అధిక మార్కులు సాధించారన్నారు. మండల విద్యాశాఖ అధికారి కె.రాజకుమార్ సమకూర్చిన మెమొంటో,శాలువాలు, నూతన వస్త్రాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి,చల్లపల్లి ఎస్ఐ సిహెచ్. చినబాబు ,ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకనాథ్, ఉపాధ్యాయ సంఘ నేతలు దేవరపల్లి సురేష్‌బాబు, కె.రవీంద్రబాబు, కొండవీటి నాగరాజు, వైస్సార్సీపి నేతలు నసీం ఘోరీ, ఎం.ఝాన్సీ, సీఆర్పీలు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కేంద్రం ద్రోహం : వ్యకాసం

**పజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం )**

ఉంగుటూరు మండలం వెన్నూతల గ్రామం, తుట్టగుంటపాడు గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర వెంకటేశ్వరరావు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టీవీ లక్ష్మణ స్వామి, సలీం, టీవీ రామ్మోహన్, మండల నాయకులు పిల్లి రాజారావు తదితరులు మాట్లాడారు. కూలీలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనాలు, పనిదినాలను తగ్గించేస్తుండటం దారుణమని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న టి.వి.లక్ష్మణస్వామి

# రైతులకు ధాన్యం చెక్కులు పంపిణీ

చెక్కు అందజేస్తున్న కార్యదర్శి

**ప్రజాశక్తి-పెదపారుపూడి**

మండలంలోని పాములపాడు పిఎసిఎస్ (సొసైటీ)లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ఆఫ్లైన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్యనారాయణ ట్రేడర్స్ రైస్ మిల్లు దోసపాడు, శ్రీ వెంకట కనకదుర్గ రైస్ మిల్లు పెదపారుపూడి యాజమాన్యం ద్వారా పిపిసి పాములపాడు ఇన్చార్జి కె.కుమారి రైతులకు శనివారం చెక్కులను పంపిణీ చేశారు.

## 16న మినీ జాబ్ మేళా

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్**

రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్డిసి) ఆధ్వర్యంలో గుడివాడలోని కెటిఆర్ మహిళా కళాశాలలో ఈనెల 16న ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ 6 ప్రముఖ కంపెనీలతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సీపాన శ్రీనివాసరావు తెలిపారు. ఈ మినీ జాబ్ మేళాకు అపెక్స్ సొల్యూషన్స్, మోహన్ స్పింటెక్స్, వరుణ్ మోటార్స్, శ్రీనివాస ట్రాక్టర్స్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, రత్నదీప్ రిటైల్ మార్ట్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. 18 నుండి 35 ఏళ్ళు, 10 వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బిటెక్ ఆపై చదువులు పూర్తి చేసిన నిరుద్యోగయువతీ, యువకులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. బయోడేటా, సరిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ కార్డ్, పాస్పోర్ట్లతో రావాలన్నారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ 9 వేలు నుండి రూ 20 వేలు వరకు వేతనం ఉంటుందని చెప్పారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా rb.gy/vgn%54 లింక్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7981938644, 9848819682 సంప్రదించాలని కోరారు.

## క్రికెట్ కిట్టు అందజేసిన శ్యామ్ కిషోర్

**ప్రజాశక్తి-మోపిదేవి**

మోపిదేవి మండల పరిధిలోని మెరకనపల్లి జట్టుకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు క్రికెట్ కిట్టును అందించారు. మెరకనపల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయం వద్ద శనివారం కిట్టును సభ్యులకు అందజేశారు. క్రికెట్ అందజేసిన శ్యామ్ కిషోర్‌కు ఈ సందర్భంగా

క్రికెట్ కిట్లు అందజేస్తున్న శ్యాంకిశోర్‌నాయుడు

క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. వేసవి సెలవుల్లో యువత దురలవాట్లకు బానిసలు కాకుండా ఆటలతో ఆహ్లాదం పొందాలని ఈ సందర్భంగా శ్యామ్ కిషోర్ యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మట్టా అద్భుతరావు, క్రీడాకారులు యర్రంశెట్టి సునీల్, బలరాం, సురేష్, గ్రామ యువత పాల్గొన్నారు.

## యువకులకు ఆటల పోటీలు

**ప్రజాశక్తి-గన్నవరం**

వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా ఉంగుటూరు శాఖ గ్రంథాలయంలో శనివారం నీతి కథలు రాయడం, గేమ్స్, తాడాట, పుట్‌బాల్, డ్యాన్స్, పాటలు పోటీలు నిర్వహించారు. యువకులు పాల్గొన్నారు. గ్రామ పెద్దల సహకారంతో గెలుపొందిన వారికి బహుమతులు ఇస్తామని గ్రంథాలయ నిర్వాహకులు తెలిపారు.

ఆటలపోటీల్లో తలపడుతున్న విద్యార్థులు

## గారపాడు ప్రజల దశాబ్దాల కల నెరవేరింది : ఎంపిపి

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఆదేశాల మేరకు ఉంగుటూరు మండలం గారపాడు గ్రామంలో దశాబ్దాలు నుండి పెండింగ్‌లో ఉన్న బోర్ వెల్ నిర్మాణం, అత్యవసర త్రాగునీటి అవసరాల రీత్యా ప్రజలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నామని ఎంపీపీ సరోజిని తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మంచినీటి బోర్వెల్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా సరోజిని మాట్లాడుతూ మండల పరిషత్ నిధులకు జమ చేసిన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన గ్రాంట్ నుండి బోర్ వెల్, సుబ్మెరిబుల్ పంప్ సెట్ అంచనా విలువ రూ.8 లక్షల విలువతో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ కె.సుకన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వల్లభనేని వంశీమోహన్‌కు గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పూర్తయ్యేలా కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఇ.ఓ (పిఆర్ అండ్ ఆర్‌డి) ఎం.అమీర్ బాష, పంచాయతీ కార్యదర్శి జి.సత్య సాయి బాబు, మాజీ సర్పంచ్ పూర్ణ చంద్రరావు, గ్రామ ప్రజా పత్రినిధులు బాపూజీ, రవి, వార్డు సభ్యులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాత్రి సమయంలో కమిషనర్ తనిఖీలు

**ప్రజాశక్తి - విజయవాడ :** నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శనివారం రాత్రి అధికారులతో కలిసి పారిశుధ్య నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. 23వ డివిజన్‌లోని డోర్నకల్ రోడ్డు, 28వ డివిజన్ల భగత్ సింగ్ రోడ్లలో హోటల్స్, వాణిజ్య షాపులు, రిటైలర్లు, అమ్మకందారులు, వీధి వ్యాపారులు, కూరగాయలు, పండ్ల మార్కెట్లతో పాటు ఇతర వ్యాపారదారులు చెత్తను రోడ్లపై వేసే వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించారు. మరోసారి ఇలా జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు. తడి, పొడి చెత్తను విడివిడిగా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని అవగాహన కల్పిస్తూ సచివాలయాల పరిధిలోని ప్రతి ఇంటికి నోటీసులు అందించాలని కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. తదుపరి 59వ డివిజన్ లోని క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణ పనులను ఆయన పరిశీలించారు. యూజర్ చార్జీలను క్రమం తప్పకుండా చెల్లించి నగరాభివద్ధికి తోడ్పడాలని కోరారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా డివిజన్లలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను పర్యవేక్షించారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న యద్దనపూడి మధు

## రోజువారీ కూలీ రూ.600 ఇవ్వాలి

**ప్రజాశక్తి-చల్లపల్లి**

మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కూలీలకు దినసరి వేతనం రూ.600 ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్ధనపూడి మధు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ శివారు చింతలమడలో ఉపాధి హామీ పనులను శుక్రవారం సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లాతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా యద్ధనపూడి మధు మాట్లాడుతూ ఆన్లైన్ పద్ధతిని రద్దుచేసి పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు మజ్జిగ పంపిణీ చేయాలని, టెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. గత సంవత్సరం చేసిన పనులకు కూలీలకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 200రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 23న చేపట్టిన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు.

## శానిటరీ సిబ్బందికి సత్కారం

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్**

స్థానిక ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 45వ వార్డ్ శానిటరీ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత ముఖ్యమన్నారు. కరోనా సమయంలో కూడా శానిటరీ సిబ్బంది ప్రాణాలకు తెగించి సేవ చేశారన్నారు. అలాంటి సిబ్బందిని సత్కరించుకోవడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో 45 వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాసరావు, శేఖర్, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యదర్శి చేబ్రోలు ఆశీర్వాదం, రాఘవరావు, ఎ.శంకరరావు, బికెదుర్గారావు, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజుకు మహాయజ్ఞం

**ప్రజాశక్తి - విజయవాడ :** స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 17వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టోత్తర శత(108) కుండాత్మక చండి, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహాయజ్ఞం శనివారం నాటికి రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖా మంత్రి కొట్టసత్యనారాయణ మాట్లాడుతూ శాస్త్రోక్తంగా, శాస్త్రీయంగా ఇటువంటి యజ్ఞం ఎక్కడా జరగలేదన్నారు. ఇది ఒక అత్యద్భుత కార్యక్రమమని, ఎవరు ఊహించిన విధంగా పురాతన ఇతిహాసాలలో మునులతో అలనాటి మహారాజులు నిర్వహించే మహాయజ్ఞ కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహిస్తోందన్నారు. ఈ మహాయజ్ఞంలో దేవాదాయశాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్, నగరపాలక సంస్థ, విద్యుత్, ఫైర్ అన్ని శాఖలకు చెందిన వారు సహకారం అందిస్తున్నారని, ఇది వారు తమ అదష్టంగా భావిస్తున్నారన్నారు. ప్రతిరోజూ చతురాగమ యాగశాలలలో 108 కుండములలో హోమం, అర్చనలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రధాన యాగశాలలో అగ్ని మథనం, అగ్ని ప్రతిష్ట 108 కుండములలో అగ్నిస్థాపన హోమాలు జరుగుతున్నాయన్నారు. తమిళనాడు నుండి వచ్చిన రుత్విక్కులతో వారి ఆచారం మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. 550 మందికి పైగా రుత్వికులు, వారికి సహాయంగా 300 మంది యజ్ఞ యాగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. 32 మంది సన్నాయి, డోలు వాయిద్య కళాకారులు శాస్త్రోక్తంగా యాగశాలకు అనుసంధానం చేస్తూ వారి సహకారం అందిస్తున్నారన్నారు. యాగశాలకు వేలాది మంది తరలివస్తున్నారని అన్నారు. యాగశాలను సందర్శించే వారికి ఎటువంటి పాసులు అవసరం లేదని, అందరూ మహా యజ్ఞాన్ని దర్శించుకునేందుకు దేవాదాయశాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. సాయంత్రం నిర్వహించే కార్యక్రమంలో కొద్ది మార్పులు చేశామన్నారు. సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 6.30 నుండి 7.30 వరకు ప్రవచనాలు, 7.30 నుండి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆర్.సత్యనారాయణ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

(మొదటి పేజీ తరువాయి)

ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కష్ణబాబు, హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో హరీంద్ర ప్రసాద్‌కు ఆయన కతజ్ఞతలు తెలిపారు. సేవలందించిన ఆరోగ్యశ్రీ సిబ్బందికి, 22 ఆస్పత్రుల యాజమాన్యాలకు, వారి సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తొలిరోజు వైద్య పరీక్షలు చేయించుకున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల రిపోర్టులు వెలువడిన అనంతరం ఆదివారం ఉదయం 7 గంటల నుండి వైద్యులతో కన్సల్టేషన్ ఉంటుందన్నారు. నిరంతరాయంగా ఉదయం 7 నుండి సాయంత్రం 6 వరకు వైద్య సేవలు అందించిన పిన్నమనేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, స్మైల్ హాస్పిటల్, శంకర నేత్ర చికిత్సాలయ, మాక్స్ విజన్ ఐ హాస్పిటల్, అన్ను ఆర్థో అండ్ ఇఎన్‌టి, ఆంధ్రా హాస్పిటల్స్, సెంటిని హాస్పిటల్, కామినేని, కేపిటల్ హాస్పిటల్, ఆపిల్ డెంటల్ కేర్, పార్థ డెంటల్ కేర్, ఉషా కార్డియాక్ సెంటర్, అమెరిక్ ఆంకాలజీ ఇన్ స్టిట్యూట్, ఇండో బ్రిటీష్ హాస్పిటల్, హెచ్‌సీజీ క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్, గ్లోబల్ ఎంటర్ ప్రైసెస్ హార్ట్ కేర్ సెంటర్, సన్ రైజ్ హాస్పిటల్, స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ అను హాస్పిటల్, శ్రీధర్ డెంటల్ హాస్పిటల్, మణిపాల్, గ్రేస్ హా క్యాన్సర్ మొబైల్ కేర్ యూనిట్స్ హాస్పిటల్‌ల యాజమాన్యాలకు విజయ్‌కుమార్ రెడ్డి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

కొండపల్లిలో

మైలవరంలో



నందిగామలో

కంచికచర్లలో

## కాంగ్రెస్ సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ సెంటర్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ సతీష్, గోపు నరేంద్ర, కామా శ్రీనివాసరావు పాల్గొన్నారు. మైలవరంలో పంచాయతీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. మండల పార్టీ అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రామకష్ణ, జిల్లా కార్యదర్శి ఎం. సుధాకర్ పాల్గొన్నారు. కంచికచర్లలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. తిరువూరులోని రాజీవ్ భవనంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం మెయిన్ రోడ్‌లో ప్రదర్శన నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు, బొడ్డు ప్రకాశరావు, ఆంజనేయులు జీవన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో


### ప్రకటన

నా క్లయింట్ కూరాటి బసవరాజు, తండ్రి చిన్నపాపయ్య, వ్యవసాయ కూలీ, చిక్కవరం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్‌కు వారి పూర్వీకుల నుండి సంక్రమించిన క్రింద తెలిపిన షెడ్యూలాస్థికి సంబంధించి నా క్లయింట్ మరియు కూరాటి చినపాపయ్య (2) దోమవరపు కోటేశ్వరమ్మ (3) కూరపాటి కుమారి (4) పాగోలు అంజమ్మ (5) తోకల ఏస్తేరురాణి మొదలగువారు మాత్రమే వారసులని 2017 సంII సదరు ఆస్తికి సంబంధించి పార్టీషన్ దస్తావేజులు 8309/2017 వ్రాసుకొని తద్వారా నా క్లయింట్‌కు దిగువ షెడ్యూలాస్థి సంక్రమించి నేటివరకు నా క్లయింట్ స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నదని తెలియజేయడమైనది. అయితే పార్టీషన్ దస్తావేజు వ్రాసుకొనే నాటికి సదరు ఆస్థికి సంబంధించి ముఖ్యవారసులు పైన తెలిపిన వారేనని తెలియజేసే "కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రము" తీసుకొనలేదని, సదరు షెడ్యూలాస్థికి మరియు కూరాటి పెద బసవయ్యకు ముఖ్య వారసులుపైన తెలిపిన వారు తప్ప మరి ఏ ఇతర ముఖ్యవారసులు లేరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**షెడ్యూలాస్థి :** కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చిక్కవరం గ్రామం, ఆర్.ఎస్.నెం. 299/9 నందుగల 220 గజాల స్థలము మరియు అందలి డోరు నెం.3-71 గల ఇంటికి హద్దులు : తూర్పు : పంచాయతీ బజారు, దక్షిణం : కూరాటి నరసయ్య వగైరాల ఆస్థి, పడమర : తంగెళ్ళమూడి కోటేశ్వరమ్మ, ఉత్తరం : తంగెళ్ళమూడి బాలస్వామి ఆస్థి.

ఇట్లు
**కిరణ్‌బాబు తగరం**
**న్యాయవాది,**
**జి2, శ్రీ అపార్టుమెంటు**
**ఐ.టి.ఐ. కాలేజీ ఎదురు,**
**ఎల్ఐసి కాలనీ, విజయవాడ-8.**
**సెల్ : 6300114939**

## జగనన్న హౌసింగ్ లే అవుట్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ పట్టణం పరిధిలోని మల్లయ్యపాలెంలోని జగనన్న హౌసింగ్ లే-అవుట్‌ను కృష్ణా జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ గోర్జి సూర్యనారాయణ శనివారం క్షేత్రస్థాయిలో

లే అవుట్‌ను పరిశీలిస్తున్న గోర్తి సూర్యనారాయణ

పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా గృహ నిర్మాణ పురోగతి పెంచేందుకై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న గృహాలకు ప్రభుత్వ నమూనా ప్రకారం వేస్తున పెయింటింగ్, తదితర పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ హౌసింగ్ డిఇ రామోజీ నాయక్, పామర్రు డిఇ నిరీక్షణరావు, గుడివాడ అర్బన్ ఎఇ సుబ్బారావు గారు, బిక్షం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసిలపై దాడులు చేయిస్తున్న ప్రభుత్వం : జంపన

ప్రజాశక్తి-గుడివాడ

రాష్ట్ర వ్యాప్తంగా బీసీలపై దాడులకు తెగబడుతున్న వైసిపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని టిడిపి రాష్ట్ర సగర సాదిక కన్వీనర్ జంపన వీరశ్రీనివాసరావు ఖండించారు. శనివారం స్థానిక టిడిపి

మాట్లాడుతున్న జంపన వీరశ్రీనివాసరావు

కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు విలేకర్లతో మాట్లాడారు. కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన వైసీపీ ప్రభుత్వం బీసీల పట్ల వివక్షత చూపుతోందన్నారు. తనకు రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబునాయుడు పై ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చేస్తున్న ఆరోపణలను మానుకోవాలన్నారు. బిసిలు జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వనికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జిల్లా కన్వీనర్ తాడిశెట్టి వీరస్వామి, గజ్జల గణేష్, సభ్యులు నక్క వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గండికోట గోపి, శొంఠి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి జోగి

ప్రజాశక్తి-పెడన

పెడన పట్టణం 18వ వార్డులోని దక్షిణ ఇండియా సంఘం వారి పునరుద్దాన దేవాలయ సంఘ కాపరి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయన తనయుడు, వైసిపి యువ నాయకుడు జోగి రాజీవ్, పెడన పట్టణ ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణశాఖామంత్రి జోగి రమేష్

# చంద్రబాబు కోసమే పవన్ ఆరాటం : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తపన పడుతున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. శనివారం వైసిపి కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ గత మూడు రోజుల నుండి మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ కాపు సామాజిక తరగతిని అందులో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకునే వారిని నిరాశపరిచే విధంగా మాట్లాడుతున్నారన్నారు. వైసీపీని ఓడిస్తాం,తాటతీస్తాం కూర్చోబెడతామంటూ నోటికి వచ్చిన నట్లు మాట్లాడుతున్నారన్నారు. సరిగా మాట్లాడకపోతే ఊరుకునేది లేదన్నారు. ఒంటరిగా పోటీ చేస్తే గెలిచే అవకాశం లేనందున టిడిపి, జెపితో జతకట్టడం ద్వారానే అధికారంలోకి వస్తామని అవసరమైతే కొన్ని త్యాగాలు చేయాల్సి ఉంటుందంటూ కార్యకర్తలకు పరోక్షంగా చంద్రబాబు నాయుడుకి వత్తాసు పలికే విధంగా మాట్లాడుతున్నారన్నారు. 30,40 సీట్లు అడుగుతామని ముఖ్యమంత్రి పదవి సంబంధించి ఎన్నికలు అయిన తర్వాత మాట్లాడదాం అంటూ అసంతృప్తితో ఉన్న కార్యకర్తలను చల్లార్చి ప్రయత్నం చేశాడని అది ఆయన ముఖ్యమంత్రి కావాలని కోరుకునే పార్టీ నాయకులు, కార్యకర్తలకు సహించలేనిదిగా తయారైందన్నారు. పవన్ కళ్యాణ్ కంటూ ఒక విజన్ లేదన్నారు. ఆలోచన కూడా లేదని విమర్శించారు. వైసిపిపై తిరగబడాలనీ, ఆ పార్టీని ఓడించాలంటూ పిలుపునిస్తూ కార్యకర్తలను రెచ్చగొడుతున్నారన్నారు. ఓ నాదెండ్ల మనోహర్, మరోవైపు చంద్రబాబు నాయుడును కూర్చోబెట్టుకొని రాష్ట్రంలో వైసీపీని కూల్చి చంద్రబాబు అధికారంలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తూ తనని తాను మోసం చేసుకుంటున్నాడని విమర్శించారు. చంద్రబాబుకు ఓట్లు వేయించడమే పవన్ కళ్యాణ్ విజన్‌గా మారిపోయిందని కాపులకు చంద్రబాబు చేసిన మేలు ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. టిడిపి పాలనలో కాపులకు నష్టం చేశారన్నారు. చంద్రబాబును సీఎంగా చేయడమే పనిగా పెట్టుకున్న పవన్ కళ్యాణ్‌కు సిద్ధాంతాలేమీ

మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

లేవన్నారు. నమ్మిన వాళ్లని మోసం చేయొద్దంటూ హితవు పలికారు.పవన్ కళ్యాణ్ ని తప్పు దోవ పట్టిస్తూ చంద్రబాబుకు మేలు చేసే విధంగానే నాదెండ్ల మనోహర్ పవన్ కళ్యాణ్ ని నడిపిస్తున్నాడు అంటూ ఆరోపించారు. రాష్ట్రంలో తిరిగి వైసిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. దానిని ఎవ్వరు అడ్డుకోలేరంటూ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాజేరు విషయమై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే తిప్పి కొట్టారు. ఆ సంఘటన జరిగిన సందర్భంలో అధికారంలో ఉన్నది టిడిపి ప్రభుత్వమేనని వారు సహాయం చేయకపోతే 18 మంది బాధితులకు రూ.50 వేల చొప్పున సహాయం అందజేశామని గుర్తు చేశారు. బాధితులకు అధికారంలో ఉండి ఎలాంటి సహాయం అందజేయని బుద్ధ ప్రసాద్ తమను విమర్శించడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశంలో కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రైతు విభాగం జోనల్ ఇన్‌ఛార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృద్వీరాజు, మాజీ ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్, మండల ట్రేడ్ యూనియన్ నాయకులు గార్లపాటి గోపి, మండల వైసిపి కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : సిపిఎం

ప్రజాశక్తి-ఉంగుటూరు

జీవో నం.1పై హైకోర్టు ఇచ్చిన ప్రజా తీర్పును స్వాగతిస్తున్నట్లు సిపిఎం ఉంగుటూరు మండల కార్యదర్శి అజ్మీరు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవీ లక్ష్మణస్వామి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు మాతంగి సంతోష్ కుమార్, కడవకల్లు రామరాజు, రైతుసంఘం నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం వి.నాగరాజు, వెంకన్న, సురేష్, ప్రజాసంఘాల నాయకులు మహబూబి, సాంబ, సత్యవతి, లక్ష్మీ కోటేశ్వరమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మిక హక్కులను కాలరాయాలని చూస్తున్న ఏ ప్రభుత్వానికైనా భవిష్యత్తు ఉండబోదని పేర్కొన్నారు. ఎప్పటికైనా కార్మికుల విజయం సాధిస్తారని నిరూపిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పినట్లుగా ఉందని తెలిపారు.

ఫస్ట్ ఎయిడ్ బాక్సులను అందజేస్తున్న డాక్టర్ వల్లభనేని వంశీకృష్ణచైతన్య

# ఫస్ట్ ఎయిడ్ బాక్సులు వితరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సుల్లో పెట్టేందుకు రేపల్లెకు చెందిన నాగార్జున నర్సింగ్ హోం వారు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందజేశారు. శనివారం డిపో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో నాగార్జున నర్సింగ్ హోం డాక్టర్ వల్లభనేని కృష్ణ చైతన్య వారి తండ్రి వల్లభనేని బుచ్చయ్య చౌదరి డిపోకు వచ్చి డిపో మేనేజర్ కె.హనుమంతరావుకు 100 మెడికల్ కిట్లను అందజేశారు. గతంలో వీరు 100 మెడికల్ కిట్లు ఇవ్వగా తాజాగా మరో 70 కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సిహెచ్ శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్ జి వి రావు, సిబ్బంది పాల్గొని వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## పవన్‌కు మద్దతుగా ఉంటాం : జనసేన

ప్రజాశక్తి-కోడూరు

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ఆపార్టీ కోడూరు మండల శాఖ తరపున మద్దతు తెలుపుతామని మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య చెప్పారు. మండల కేంద్రమైన కోడూరులోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల

మాట్లాడుతున్న మర్రే గంగయ్య

సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ నిర్ణయాన్ని తప్పనిసరిగా పాటిస్తామన్నారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకాన్ని పవన్ కళ్యాణ్ అందిస్తున్నారని ఆయన తెలిపారు. త్వరలో జనసేన పార్టీ పోరుబాట కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపారు. ఈ నెల ఆఖరి కల్లా గ్రామ కమిటీలు, కోడూరు టౌన్ పార్టీ కన్వీనర్, బూత్ కన్వీనర్లు కూడా నియమిస్తామని ఆయన తెలిపారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకులు యర్రంశెట్టి దామోదర్ రావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని తాకట్టు పెడుతున్నారని ముఖ్యమంత్రి పదవిని వేరే వారికి ఇచ్చేస్తున్నారని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ సమావేశంలో పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, ఉపాధ్యక్షులు జరుగు ఆదినారాయణ, కోట రాంబాబు, మేడ పిచ్చయ్య, దాసరి వెంకటకష్ణారావు, చిట్టిప్రోలు సుబ్రహ్మణ్యేశ్వర రావు, సజ్జ మల్లికార్జునరావు, దాసరి పవన్ కళ్యాణ్, అప్పికట్ల అంకబాబు, బచ్చు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ చెస్ క్రీడాకారులుగా ఎదగాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

విద్యతోపాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యతనిచ్చి ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి జాతీ య, అంతర్జాతీయ స్థాయిలో

చెస్ నేర్పిస్తున్న కోచ్ ఎం.శ్రీనివాసరావు

పేరు ప్రఖాతులు గడించాలని చెస్ క్రీడాకారుడు ఎం శ్రీ నివాసరావు అన్నారు. శాఖా గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థులకు చెస్, కేరమ్స్ ఆటలో శిక్షణ నిచ్చారు. వేసవి శెలవుల్లో ఇండోర్ గేమ్స్ నేర్చుకోవాలన్నారు. చెస్, కేరమ్స్ మెదడుకు పొదును పెడతాయన్నారు. గ్రంధాలయ అధికారిణి బి.రమణి, సోని వేసవి శిక్షణ శిబిరం ఉద్దేశాన్ని తెలియజేశారు

## 316 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు

జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జికోర్టులో శనివారం 316 కేసులు జడ్జి కె. శ్రీహరి పరిష్కరించారు. 30 క్రిమినల్ కేసులు, 4 చెక్ బౌన్స్ కేసులు, 276 పెటీ కేసులు, 3 సివిల్ కేసులు, 3 అడ్మిషన్ కేసులు పరిష్కరించి రూ.20,83,900 జరిమానా, అపరాధరుసుంగా విధించారు. అదాలత్ సభ్యులు కె.నాగేశ్వరరావు, ఎస్.తిరుమలరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపిచంద్, న్యాయవాదులు మాదల ప్రసాద్, చంటిబాబు, కె. ధనలక్ష్మి, సదర్ల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వంలో మహిళా రెజ్లర్లకు రక్షణ కరువు

- బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల డిమాండ్

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** బేటీ బాచావో.. బేటీ పడావో అన్న మోదీ బెటీలను ఎందుకు రక్షించడంలేదో చెప్పాలని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవి, ఏపీ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచాదర్ల దుర్గాంబ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న మహిళా రెజ్లర్ల ఉద్యమానికి మద్దతుగా మహిళా సమాఖ్య, ఐద్వా, పీఓడబ్ల్యూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్, వస్త్రలత వద్ద నిరసన కార్యక్రమంతో పాటు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె. శ్రీదేవి, మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి దుర్గాంబ మాట్లాడుతూ దేశానికి ఎన్నో పతకాలను సాధించి, గౌరవాన్ని పెంచిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిచ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నాలుగు నెలల నుంచి మహిళా రెజ్లర్లు ఢీల్లీలో శాంతియుతంగా పోరాటం సాగిస్తున్నప్పటికి కేంద్రం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో బేటీలను (అడబిడ్డలను) చంపడం తప్ప వారికి రక్షణ లేదన్నారు. దేశానికి

ఎన్నో కీర్తి ప్రతిష్టల్ని తీసుకొచ్చిన రెజ్లర్లు ఇలా రోడ్డు పైకి రావడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పీ.రాణి, నగర కమిటీ నాయకురాలు రమణమ్మ, స్వప్న, పిఓడబ్ల్యూ నాయకురాలు పద్మ, దుర్గ, సీఎంఎస్ నాయరాలు రాధ, మంజిరి, ఎఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు, లంకే సాయి, పీడీఎస్ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టీమ్‌కు డ్రెస్ పంపిణీ

**ప్రజాశక్తి-విజయవాడ :** భీమవరంలో జరిగే రాష్ట్ర స్థాయి రెల్లి క్రికెట్ టోర్నమెంట్‌కు విజయవాడ నుంచి వెళ్తున్న రాయల్ క్రికెట్ క్లబ్ టీమ్‌కు స్పోర్ట్స్ డ్రెస్,బూట్లు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి చేతుల మీదుగా క్రీడాకారులకు శనివారం బహుకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... క్రికెట్ టోర్నమెంట్‌లో విజయవాడ టీమ్ మంచి ప్రతిభ కన పరిచి నగరానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రికెట్ టీమ్ సభ్యులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు.

## దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు కావటంతో పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపద్యంలో శనివారం శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేయు భక్తుల రద్దీ దష్ట్యా చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు ఆలయం నందు ఏర్పాట్లును పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టారు.

**అన్నదానానికి విరాళం అందజేత :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఆలయం నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానం పథకానికి కష్ణా జిల్లాకు చెందిన మల్లెల సూర్యనారాయణ రూ.1,11,116 లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని కలిసి మల్లెల ఆంజనేయ శాస్త్రి పేరు మీద అన్నదానం జరుపుటకు గాను దేవస్థానానికి శనివారం విరాళం అందజేశారు. దాత కుటుంబానికి ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరము ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా చైర్మన్ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

## కోర్టు తీర్పు
## రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు : టిడిపి

**ప్రజాశక్తి మైలవరం :** ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు గొంతు ఎత్తటం హక్కని జీవో నెంబర్ 1 రద్దు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఈ నెల 15వ తేదీన నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర వంద రోజులు పూర్తవుతుందని ఈ పాదయాత్రకు స్ఫూర్తినీ ఇచ్చేందుకు మైలవరంలో పాదయాత్ర చేస్తున్నానని నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం మైలవరంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి 300 రోజులు పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాతలకు సత్కారం

- అను మై బేబీలో మాతృ దినోత్సవ వేడుకలు
- మెరుగైన సమాజ నిర్మాణంలో మాతృమూర్తులదే ప్రధాన భూమిక
- అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** సుదీర్ఘ కాలంగా సామాజిక సేవలందిస్తూ, స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచిన మహిళామణులను అను మై బేబీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మాత దినోత్సవ నేపథ్యంలో ఎనికేపాడులోని అను మై బేబీ హాస్పిటల్లో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ సేవా సంస్థలకు సారథ్యం వహిస్తున్న మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు. ఆర్థిక సమతా మండలి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జి. మారు, బీ బెస్ట్ ఎడ్యుకేషన్ అండ్ ఇమిగ్రేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కరంబీర్ కౌర్, అమతహస్తం ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ దారా కరుణశ్రీ, ఇన్నర్ వీల్ దివాస్ ప్రెసిడెంట్ కొడాలి కవితలను సత్కరించారు. ఈ సందర్భంగా అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ, వివిధ సంస్థల ద్వారా నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మహిళామణులను ఆదర్శంగా తీసుకుని, ప్రతిఒక్కరూ సేవాస్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమాజా భివద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి మాట్లాడుతూ, అను మై బేబీ హాస్పిటల్లో అత్యాధునిక ప్రసూతి, స్త్రీ, శిశు సంరక్షణ చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన

**ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరులోని శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో విజయవాడ రమేష్ బాబు ఆసుపత్రి ఆధ్వర్యంలో బేసిక్ లైఫ్ సపో ర్ట్ పై శనివారం విద్యార్థులకు, ప్రయివే ట్ ఆసుపత్రులకు చెందిన నర్సులకు, కంఫౌడర్లకు అవగాహన కల్పించారు. క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు ధరణేంద్ర అవగాహన కల్పిస్తూ మన దేశంలో చాలామంది గుండె జబ్బులతో బాధపడుతున్నారని, అలాంటివారు కార్డియాక్ అరెస్ట్ కు గురై ఆసుపత్రికి వచ్చే లోపే ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. కాబట్టి వారికి వెంటనే సీపీ ఆర్ ఇస్తే వైద్యులు ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ఎవరైన ఒక వ్యక్తి సడన్ గా స్పృహ వెళ్తే వారికి ఫస్ట్ ఎయిడ్ ఏవిధంగా చేయాలో విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు.

# టిడ్కో గృహాల పంపిణీ ఎప్పుడో..!

- ఆరేళ్లు గడుస్తున్నా అతీగతీ లేని వైనం...

టిడ్కో గృహాల పంపిణీ ప్రశ్నార్థకంగా తయారయింది. ఏళ్లు గడుస్తున్నా...సదరు లబ్దిదారులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వంలో, స్థానిక నగరపాలక సంస్థ పాలకవర్గం, అధికారుల్లో ఎటువంటి కదిలిక ఉండటం లేదు. డబ్బు పోగొట్టుకొని, చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక, మరొక వైపున ఇళ్లు రాక, కార్యాలయాల చుట్టూ సదరు లబ్దిదారులు కాళ్లరిగేలా ఏళ్ల తరబడి తిరుగుతున్నా అతీగతీ లేకుండా పోయింది. సదరు లబ్దిదారుల వద్ద వసూలు చేసిన కోట్లాది రూపాయలు కానీ, లేదా ఇళ్లు కానీ ఇవ్వకుండా ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాట మాడుతుంది. గత టిడిపి ప్రభుత్వం (2018)లో ప్రారంభ మైన ఈ స్కీమ్ ఆరేళ్లు గడుస్తున్నా, సదరు లబ్దిదారులు, విపక్షాలు ప్రధానంగా సిపిఎం, ప్రజాసంఘాలు నేటికీ పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నా..."దున్నపోతు మీద వానపడ్డ చందంగా" ప్రభుత్వం తీరు తయారయిందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణం పూర్తి అయిన ఇళ్లను కూడా పంపిణీ చేయడానికి ఈ ప్రభుత్వం వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ప్రభుత్వం పబ్బంగడుపుకుంటుంది. ప్రభుత్వం లబ్దిదారులకు ఇళ్ల కేటాయింపు సిఎం పుట్టిన రోజు డిసెంబర్ 22 అని, సంక్రాంతి అని, ఉగాది వరుగా వాయిదాలు మాత్రం గడిచిపోతున్నా... ఇళ్ల కేటాయింపు మాత్రం జరగడం లేదు. కనీసంగా నిర్మాణం పూర్తి అయిన గృహాల ప్రాంతంలో మౌలిక సదుపాయాలు మంచినీరు, డ్రైనేజి, రోడ్లు, లైటింగ్, పార్కు వంటి మౌలిక సదుపాయాలుకల్పించకుండా ఈ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు గడిపింది. సాధారణ ఎన్నికలకు ఇక కేవలం ఏడాది మాత్రమే సమయం ఉన్నా... ఆరేడు మాసాల్లోపే రాష్ట్రంలో ఎన్నికల హడావుడి ప్రారంభమ వుతుంది. వచ్చే సాధారణ ఎన్నికలు ఏడాది మాత్రమే ఉన్నాయి. మరలా తమను గెలిపించండి...టిడ్కో గృహాలు పంపిణీ చేస్తామనే పల్లవిని అటు అధికార వైసిపి, ఇటు ప్రధాన ప్రతిపక్ష టిడిపి వల్లెవేసే అవకాశం లేకపోలేదు. ఈ ఉన్న కొద్ది కాలంలోనైనా పోరాడండే... టిడ్కో గృహాలు పంపిణీ కావనే ఆలోచనకు సదరు లబ్దిదారులను నెట్టబడ్డారనే చర్చ నడుస్తుంది.

**టిడ్కో గృహాల పూర్వపరాలు...**

విజయవాడ నగరంలో టిడ్కో గృహాల పూర్వ పరాలను పరిశీలిస్తే...""ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం -ఏపీ టిడ్కో సంస్థ నిర్మించిన నివాస గహాల" వివరాల ప్రకారం...ఇళ్ల కేటాయింపు అర్హతల పత్రాలు ఇచ్చిన లబ్ధిదారుల సంఖ్య 15,112 ఉన్నారు. వీరిలో గహాల కోసం లబ్దిదారుల వాటాగా రూ. 25 నుంచి లక్ష వరకు కూడా డబ్బులు చెల్లించిన లబ్ధిదారుల సంఖ్య 11,917 మంది. వీరు చెల్లించిన మొత్తం డబ్బు రూ. 39 కోట్ల 83 లక్షల 56,000. నేటికీ నిర్మాణము పూర్తయిన గృహాల సంఖ్య 6,576. నిర్మాణం జరగకుండా ఆగిపోయిన గృహాల సంఖ్య-5341 ఉన్నాయి. నివాస గహాలు నిర్మాణం ఆగిపోవడం వలన లబ్ధిదారులు చెల్లించిన వాటా తిరిగి 3562 మందికి రూ.9 కోట్ల 88 లక్షలు చెల్లించారు. మిగిలిన 1779 మందికి రూ. నాలుగు కోట్ల 95 లక్షలు ఇంకా చెల్లించాల్సి ఉంది .రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయని కారణంగా ఏళ్ల తరబడి చెల్లింపులు జరగలేదు. అయితే నగరపాలక సంస్థ లబ్ధిదారులకు నేటికీ ఇళ్ల కేటాయింపు చేయలేదు.

**వీక్షణం**

లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేయకుండానే బ్యాంకు నుండి వచ్చే నోటీసులకు అసలు, వడ్డీ చెల్లించాలని భయాందోళనలకు గురవుతున్నారు. లబ్ధిదారుని వాటా చెల్లించి నివాస గహాలు కేటాయించడం రద్దయిన 1779 మందికి వారు చెల్లించిన డబ్బులకు అస్సలు +వడ్డీ చెల్లించలేక ,ఇల్లు రాక తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఇప్పటికయినా ప్రభుత్వం మీన మేషాలు లెక్కించకుండా, పేదల జీవితాలతో చెలగాట మాడకుండా సత్వరమే నిర్మాణం పూర్తి అయిన గృహాలను వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేస్తున్నారు.

వి.హెచ్.రాజు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకె...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.